సాక్షి

ON

# శ్రీశైలం విద్యుదుత్పత్తి కేంద్రం సందర్శన



విద్యుదుత్పత్తి కేంద్రం వద్ద విద్యార్థులు

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శ్రీశైలం సమీపంలోని జెన్‌కో కేంద్రాన్ని శనివారం సందర్శించారు. శ్రీశైలం డ్యాం ద్వారా నీటి వినియోగం, విద్యుదుత్పత్తి, విద్యుత్ సరఫరా, నిల్వ వంటి అంశాలను వారు తిలకించారు. విద్యుదుత్పత్తి వివరాలను పవర్ జెనరేషన్ సిబ్బంది వారికి తెలియజేశారు. క్షేత్రస్థాయి విషయాలపై అవగాహన పెంపొందించేందుకు తీసుకెళ్లినట్లు ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ తెలిపారు.

జనం న్యూస్
epaper.janamnews.co
21 Apr 2024 - 01-images-6 (12)

## కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల

## -విజ్ఞాన క్షేత్ర పరిశీలన








జనం న్యూస్ ఏప్రిల్ 21 (పెంట్లవెల్లి):– శనివారం ప్రభుత్వం కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్  రామరాజు యాదవ్ అధ్యక్షతన మరియు అనుమతితో విజ్ఞాన క్షేత్ర పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీశైలం డ్యాం పడమర విభాగాన్ని సందర్శించడం జరిగింది. ఇక్కడ తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీశైలం డ్యామ్ చీఫ్ ఇంజనీరింగ్ వాళ్లు విద్యుత్ ఉత్పత్తి కొరకు, డ్యామ్ నుంచి నీటిని పంపించి టర్బైన్లను తిప్పుతూ విద్యుత్ను ఉత్పత్తి చేసి నిలువ చేసి, పంపిణీ చేసే విధానాలను మరియు విద్యుత్ మిషన్స్ పనితీరును విద్యుత్ ఉత్పత్తి మొత్తం సామర్థ్యాన్ని మెగావాట్లలో లెక్కల్లో విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించడం జరిగినది అని , అదేవిధంగా విద్యార్థులు విద్యుత్ మిషన్స్ పనితీరును పరికరాలను ప్రత్యక్షంగా చూసి ఎంతో అనుభూతితో అవగాహన చేసుకోవడం జరిగినది విద్యార్థులు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎంఎన్ ఉదయ్ కుమార్ , అధ్యాపకులు డాక్టర్ సి రమేష్ కుమార్ స్వామి, సాగర్ శివుడు, అనిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞాన క్షేత్ర పర్యటన లో భాగం గా శ్రీశైల జల విద్యుత్ కేంద్రము ను సందర్శించిన విద్యార్థులు.....

కొల్లాపూర్, ఏప్రిల్ 20.
విజ్ఞాన క్షేత్ర పర్యటన లో భాగం గా కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ ఆధ్వర్యం లో ఆయన అనుమతితో శనివారం రోజు శ్రీశైలం లోని జల విద్యుత్ ఉత్పాదన కేంద్రము ను సందర్శించారు.
శ్రీశైలం ప్రాజెక్టు దగ్గరి జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించడానికి వచ్చిన కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు శ్రీశైలం డ్యాం పడమర విభాగ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛీఫ్ ఇంజనీరింగ్ సిబ్బంది విద్యుత్ ఉత్పత్తి కొరకు డ్యామ్ నుంచి నీటిని పంపించి టైర్బలను శ్రీశైలం ప్రాజెక్టు లోని నిలువ కృష్ణానది నీటి పంపింగ్ తో తిప్పుతూ విద్యుత్ ఉత్పత్తిని చేసి ఉత్పత్తి అయిన విద్యుత్ నిల్వచేసే, పంపిణీ చేసే విధానాలను మరియు విద్యుత్ మిషన్ పనితీరులను విద్యుత్ ఉత్పత్తి మొత్తము సామర్థ్యాన్ని మెగావాట్లల్లో లెక్కలలో విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు.




శ్రీశైల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి పనితీరును విద్యుత్ నిల్వలను విద్యుత్ సరఫరా పరికరాలను ప్రత్యక్షం గా క్షేత్ర స్థాయిలో చూసి ఎంతో అనుభూతితో విద్యుత్ ఉత్పత్తి పై సరైన అవగాహన చేసుకున్నట్లు విద్యార్థిని విద్యార్థులు తమ సంతోషాలను వ్యక్తం చేశారు.
శ్రీశైల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్ర సందర్శన కార్యక్రమం లో కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్, వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఎన్. ఉదయ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ సి. రమేష్ కుమార్, స్వామి సాగర్, శివుడు, అనిత, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

✍️యస్.పి.మల్లికార్జున సాగర్
సీనియర్ జర్నలిస్ట్,
కొల్లాపూర్--- 99850 85352.

జనం న్యూస్

epaper.janamnews.co
21 Apr 2024 - 01-images-6 (12)

## కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల

## -విజ్ఞాన క్షేత్ర పరిశీలన








జనం న్యూస్ ఏప్రిల్ 21 (పెంట్లవెల్లి):– శనివారం ప్రభుత్వం కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ రామరాజు యాదవ్ అధ్యక్షతన మరియు అనుమతితో విజ్ఞాన క్షేత్ర పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీశైలం డ్యాం పడమర విభాగాన్ని సందర్శించడం జరిగింది. ఇక్కడ తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీశైలం డ్యామ్ చీఫ్ ఇంజనీరింగ్ వాళ్లు విద్యుత్ ఉత్పత్తి కొరకు, డ్యామ్ నుంచి నీటిని పంపించి టర్బైన్లను తిప్పుతూ విద్యుత్ను ఉత్పత్తి చేసి నిలువ చేసి, పంపిణీ చేసే విధానాలను మరియు విద్యుత్ మిషన్స్ పనితీరును విద్యుత్ ఉత్పత్తి మొత్తం సామర్థ్యాన్ని మెగావాట్లలో లెక్కల్లో విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించడం జరిగినది అని , అదేవిధంగా విద్యార్థులు విద్యుత్ మిషన్స్ పనితీరును పరికరాలను ప్రత్యక్షంగా చూసి ఎంతో అనుభూతితో అవగాహన చేసుకోవడం జరిగినది విద్యార్థులు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎంఎన్ ఉదయ్ కుమార్ , అధ్యాపకులు డాక్టర్ సి రమేష్ కుమార్ స్వామి, సాగర్ శివుడు, అనిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.